

# ధర్మపథం

## సంప్రదాయాల్లో శాస్త్రీయ విజ్ఞానం

కంచర్ల అనూరాధ

# ధర్మపథం

## సంప్రదాయాల్లో శాస్త్రీయ విజ్ఞానం

కంచర్ల అనూరాధ

సదా పబ్లికేషన్స్

విశాఖపట్నం

First Edition
April, 2012
Copies : 1,000

Copy right @ K Anuradha

Cover design
Bapu

Composed and Layout at
Eye catch, Vijayawada, 0866-2496081

Printed at
Tirumala Graphics
Hyderabad

Price : Rs. 200/-

Copies available :
At all leading Book Stalls of Andhra Pradesh

K. Anuradha
Flat No. 2/3, Seashore Apartments
Panduranga Nagar, Visakhapatnam
Email : anudeultimate@gmail.com

---

**DHARMAPATHAM**
Scientific Base in Hindu Traditions
by Kancharla Anuradha

# అందరికీ వందనాలు

ఇది నా రెండో పుస్తకం.

మొదటి పుస్తకం 'వనితల కోసం'. ఆ పుస్తకాన్ని అమ్మకు అంకితం యిచ్చాను.

ఈ పుస్తకం కర్మయోగి నాన్న పులిపాటి వెంకటేశ్వర్లు గారికి.

ఈ పుస్తకం యింత అందంగా, ఆకర్షణీయంగా రావటానికి ప్రధానకారకుడు మా చిన్నన్నయ్య పులిపాటి మధుసూదనరావు. అన్నయ్య అనురాగానికి కృతజ్ఞతలతో విలువ కట్టడం న్యాయం కాదనిపిస్తుంది.

అంతర్జాతీయ స్థాయి చిత్రకారులు, తెలుగు ప్రజలకు గర్వ కారకులయిన చలనచిత్ర దర్శకులు బాపుగారు. నా పుస్తకానికి వారు ఎంతో భావస్ఫోరకమయిన ముఖచిత్రం అందించటం కేవలం నా పూర్వజన్మ సుకృతమని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను.

అలాగే పుస్తకంలోని వ్యాసాల విలువను పెంచే రీతిలో ఇలస్ట్రేషన్స్ వేసియిచ్చిన శ్రీపాణిగారికి ప్రణామాలు.

ఈ పుస్తకం యింత అద్భుతంగా రావటం వెనుక మధు అన్నయ్యకి సహకరించిన 'ఐక్యాచ్' సంస్థ ఉద్యోగులందరికీ కృతజ్ఞత లందించటం నా కనీస ధర్మం.



నేను ఎంతో కాలంగా సేకరిస్తూ వచ్చిన సమాచారాన్ని నాదయిన భాషలో సమకూర్చి సంకలనం చేశాను. యిందులో మహనీయు లయిన పెద్దల వద్ద నేరుగా నివృత్తి చేసుకున్న సందేహాల సమాచారం వుంది. అలాగే వివిధ గ్రంథాలనుంచీ, పుస్తకాలనుంచీ సేకరించిన సమాచారమూ వుంది. ఆ మేరకు అనేకమంది పెద్దల అరుదయిన, అమూల్యమయిన ఆలోచనల సంపుటి యిది. అందుకే ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఈ గ్రంథానికి ఉపయోగపడిన ప్రతి ఒక్కరికీ నా నమోవాకాలు.

నిరంతరం తోడూ, నీడగా వుంటూ నన్ను ప్రోత్సహించే మా శ్రీవారు శ్రీ కంచర్ల సదాశివ్‌గారికి కృతజ్ఞతలు చెప్పుకోవడమంటే నాకు నేనే కృతజ్ఞతలు చెప్పుకోవటం తప్ప మరోటి కాదు. అలాగే నా పిల్లలు చిరంజీవులు అగ్రజ్, సుప్రజ్‌లు పరోక్షంగా అందించిన సహకారం సయితం గుర్తించదగిందే. అందుకే వారికి నా ఆశీస్సులు.



కంచర్ల అనూరాధ



నాన్న పులిపాటి వెంకటేశ్వర్లు గారికి

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పుట |
|---|---|---|
| 1. | ఈ పుస్తకం ఎందుకోసం ? | 13 |
| 2. | తెలుసుకోవటం మన ధర్మం ! | 15 |
| 3. | ఆరు ఋతువుల అరుదైన దేశం | 20 |
| 5. | ఆచారం ఆత్మశుద్ధి కోసం | 23 |
| 6. | ఆచరించదగినదే ఆచారం ! | 25 |
| 7. | దాచేస్తే దాగదు సత్యం ! | 27 |
| 8. | ప్రకృతి శాశ్వతం | 29 |
| 9. | మనది ఆయుర్వేదభూమి ! | 31 |
| 10. | యోగవిద్య మన జీవనాడి | 33 |
| 11. | యోగం ఒక యాగం ! | 35 |
| 12. | జీవధనం హోమఫలం | 38 |
| 13. | అగ్ని విజ్ఞానమే యజ్ఞం | 41 |
| 14. | ఓంకారంతోనే సృష్టికి శ్రీకారం | 43 |
| 15. | ధ్వని విజ్ఞానమే మంత్రజ్ఞానం ! | 45 |
| 16. | వేదమే విజ్ఞానశాస్త్రం ! | 49 |
| 17. | మానవ శరీరం మినీ బ్రహ్మాండం ! | 51 |
| 18. | గ్రహరాశుల్ని నియంత్రించగలమా ? | 53 |
| 19. | చీకటి వెలుగుల రంగేళి | 57 |
| 20. | నమస్కారం మన సంప్రదాయం ! | 58 |
| 21. | తోరణాల వెనుక కారణాలు... | 60 |

| | | |
|---|---|---|
| 22. | ముగ్గులు శాస్త్ర సంకేతాలు | 62 |
| 23. | మన సంస్కారాల అంతరార్థం | 65 |
| 24. | సంస్కారంతోనే సంస్కృతికి శ్రీకారం | 67 |
| 25. | షోడశ సంస్కారాల్లో మొదటిది గర్భాదానం... | 70 |
| 26. | సీమంతంతో పౌష్టికాహారం... | 71 |
| 27. | పేరులో 'నేము'ంది... | 73 |
| 28. | శిశువుకీ, సూర్యునికీ మధ్య... | 74 |
| 29. | అన్నప్రాశన అంటే ఆహారశాస్త్రం ! | 75 |
| 30. | శిరోముండనం సశాస్త్రీయం... | 76 |
| 31. | చెవులు ఎందుకు కుట్టిస్తారు ? | 77 |
| 32. | జ్ఞాననేత్రం కోసం ఉపనయనం | 79 |
| 33. | స్నాతకమే సమావర్తనం | 82 |
| 34. | వివాహం మన సహజీవన విజ్ఞానం | 83 |
| 35. | జాతకం అంటే ఏమిటి ? | 87 |
| 36. | జాతక చక్రాల్లో జన్మజన్మల విజ్ఞానం ! | 88 |
| 37. | ముహూర్తానికి బలం వుంటుందా ? | 91 |
| 38. | కాశీకి ఏల ? కళ్యాణ వేళ ! | 93 |
| 39. | సప్తపది అంటే...! | 95 |
| 40. | నవజీవన సంకేతం జీలకర్ర-బెల్లం | 96 |
| 41. | అక్షింతలతో అంతా సుఖాంతం... | 97 |
| 42. | ఆచార వ్యవహారాల్లో ఆధునికత | 100 |
| 43. | గుడిలో ప్రదక్షిణలు ఎందుకు ? | 102 |
| 44. | పంచామృతం పరమౌషధం ! | 104 |
| 45. | హారతి ఎందుకు ఇస్తారు ? | 106 |

| | | |
|---|---|---|
| 46. | దేవుడికి నైవేద్యం ఎందుకు ? | 110 |
| 47. | సంధ్యావందనం ఎందుకు ? | 111 |
| 48. | ఉపవాసాలతో ఎన్నెన్నో ఉపయోగాలు... | 113 |
| 49. | ధూపదీపాలతో ఏకాగ్రచిత్తం... | 114 |
| 50. | ఒట్టి నేలపై కూర్చోకోడదా ? | 116 |
| 51. | తాంబూలానికి అగ్రస్థానం ఎందుకు ? | 117 |
| 52. | జపమాలతో ఆధ్యాత్మిక లీల | 119 |
| 53. | సాలగ్రామం అంటే ఏమిటి ? | 121 |
| 54. | ఆరోగ్యమే ఆచారానికి మూలమా ? | 123 |
| 55. | నీరు ఒక దివ్యౌషధం | 125 |
| 56. | శంఖం ఉత్తమ రోగ నిరోధకం ! | 127 |
| 57. | సామవేదంలో సంగీత వైద్యం ! | 129 |
| 58. | తొలి శస్త్రవైద్యుడు ధన్వంతరి | 131 |
| 59. | గాజుల్లో అందం - ఆరోగ్యం ! | 133 |
| 60. | మౌనవ్రతం ఒక ఔషధం | 135 |
| 61. | తనువు, మనసూ కలిస్తేనే వ్రతం | 137 |
| 62. | అగ్ని సంస్కారమే అత్యంత శాస్త్రీయం | 139 |
| 63. | కాషాయం సనాతనం | 141 |
| 64. | కాయానికి ప్రతీక కలశం ! | 143 |
| 65. | స్వస్తికం ఒక విజ్ఞాన చిహ్నం | 144 |
| 66. | భక్తునికీ భగవంతునికీ మధ్య ! | 145 |
| 67. | దక్షిణ దిక్కు కాళ్ళు పెట్టకూడదా ? | 156 |
| 68. | ఆర్య సాంస్కృతిక ప్రతీక గోమాత ! | 147 |

| | | |
|---|---|---|
| 69. | తలకాయ స్థానంలో టెంకాయ ! | 150 |
| 70. | చందన పూజ ఎందుకోసం ? | 152 |
| 71. | శివతత్వానికి సాక్షులు రుద్రాక్షలు ! | 155 |
| 72. | గ్రహణం పడుతోంది జాగ్రత్త ! | 157 |
| 73. | పసుపు - పారాణి | 159 |
| 74. | మంగళవారం గోర్లు తీయరాదా ? | 160 |
| 75. | గ్రహానుగ్రహానికి సులభమార్గం | 162 |
| 76. | శుభకార్యాల్లో పసుపు వస్త్రాలు | 164 |
| 77. | జాతి రత్నాలంటే ఏవి ? | 165 |
| 78. | ఏడు వారాల నగలు | 168 |
| 79. | గ్రహాల్లో లోహగుణాలు | 169 |
| 80. | అనేక లాభాలు చేకూర్చే విభూతి | 170 |
| 81. | రత్నాల్లో 84 రకాలు | 172 |
| 82. | కుంకుమ ప్రత్యేకత ఏమిటి ? | 174 |
| 83. | పండుగలే మన పట్టుగొమ్మలు | 176 |
| 84. | అగ్రికల్చర్ నుంచి కల్చర్ దాకా | 178 |
| 85. | అంతరిక్షంలోనూ సంక్రాంతి ! | 180 |
| 86. | కార్తీక స్నానం, దీపారాధన ! | 181 |
| 87. | ప్రకృతి పండుగ వినాయకచవితి | 183 |
| 88. | తొలి ఏకాదశి వ్రతంలో విజ్ఞానం... | 184 |
| 89. | దేవీ నవరాత్రుల దసరా | 186 |
| 90. | సత్సంప్రదాయాల సంవత్సరాది | 191 |
| 91. | శరత్ పూర్ణిమకు శాస్త్ర ప్రాధాన్యం | 194 |
| 92. | కరతలామలకం అంటే....? | 196 |

| | | |
|---|---|---|
| 93. | మారేడు మహత్యాన్ని మరువబోకు ! | 197 |
| 94. | పసుపుతో ప్రయోజనాలు అనేకం | 200 |
| 95. | మర్రిచెట్టుకు మరోపేరు బ్రహ్మవృక్షం | 202 |
| 96. | గోరింట పూసింది ఆరోగ్యంగా | 205 |
| 97. | ఔషధంగా పనిచేసే 16 రకాల పూలు | 207 |
| 98. | పత్రిపూజ - ఔషధ గుణాలు | 210 |
| 99. | పూల వైద్యం | 213 |
| 100. | తులలేని ఔషధి తులసి ! | 216 |
| 101. | వాస్తు - సౌరకుటుంబం | 218 |
| 102. | ఈస్ట్ ఈజ్ ద బెస్ట్ | 221 |
| 103. | వాస్తు - సమాజం | 222 |
| 104. | వాస్తు - ప్రకృతి ధర్మం | 223 |

# ఈ పుస్తకం ఎందుకోసం ?

మన సనాతన వైదీకధర్మం, హిందూమతం రకరకాల విమర్శలను ఎదుర్కొంటున్నది. తర్కం, విజ్ఞాన శాస్త్రాల ఆధారంగా వైదీక మత విశ్వాసాలు, ఆచారాల మీద నిరంతరం విమర్శకులు విరుచుకు పడుతున్నారు. మూఢ విశ్వాసాలుగా వాటిని కొట్టిపారేస్తు న్నారు. కాలం చెల్లిన విలువలని అంటున్నారు. సనాతన ఆచారాలు, సంప్రదాయా లను ఆచరించే వాళ్ళను సంప్రదాయ భీరువులని అభివర్ణిస్తున్నారు.

ఔనా ? వీళ్ళు చెప్పేది నిజమేనా ?

మన పూజా విధానాలు, పండుగలు - పబ్బాలు, సాంస్కృతిక విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు నిజంగానే మూఢ విశ్వాసాల పునాదుల మీద నిలబడి ఉన్నాయా ? వీటి వెనుక విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఆధారాలు అసలేమీ లేనేలేవా? ఇటువంటి అను మానాలు హిందూ మతానుయాయులను వెంటాడి వేధిస్తున్నాయి.

పెద్ద పెద్ద చదువులు చదువుకున్నవాళ్ళు సయితం మతం మీద అసలు మనసు పెట్టడం లేదు. మనసు పెట్టందే మతం వెనుక దాగివున్న మర్మం అర్థం అయ్యే అవకాశం లేదు. నాస్తికులు సరేసరి. కనీసం ఆస్తికులు కూడా మతం విషయంలో ఉదాసీనంగానే వ్యవహరిస్తున్నారు. మతాన్ని చాలా చిన్న చూపు చూస్తున్నారు.



యాంత్రికంగా మత ధర్మాలను పాటిస్తున్నారు. మతం మీద మనిషికి వుండాల్సిన నిబద్ధత క్రమంగా నీరసించి పోతోంది. విమర్శల వెల్లువ ఉధృతం అవుతోంది. ధార్మిక విశ్వాసాల్లో ఏర్పడిన బలహీనతల కారణంగా మౌలికమయిన అంశాల పట్లనే విమర్శకుల దాడులు తీవ్రతరం అవుతున్నాయి.

వాస్తవానికి మన సనాతన ధర్మం మీద సంధిస్తూన్న విమర్శలకు ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవాలతో ఏమాత్రం ప్రమేయం లేని గుడ్డి విమర్శల పరంపర అది. హిందూధర్మం మూలాల్ని గురించిన అవగాహన ఏమాత్రం వున్నా వాళ్ళు యిలాంటి విమర్శలకు పాల్పడరు.



భారతీయ సంస్కృతీ సంప్రదాయాలలో గుర్తించదగిన వాస్తవం ఒకటి వుంది. హిందూ ధర్మానికి సంబంధించిన సున్నితమయిన, లోతైన అంశాలను గురించి జర్మనీ, చైనా, అమెరికా దేశాల్లో జరిగినంత పరిశోధన మన దేశంలో జరగలేదు. జర్మనీ, చైనా దేశాలవద్ద వున్నన్ని ప్రాచీన భారతీయ వ్రాతప్రతులు మన దేశంలో లేవు. పటిష్టమైన విజ్ఞానశాస్త్ర పునాదుల మీద నిలబడి వుంది మన హిందూ ధర్మం. యిది నిజం. వేల వేల వత్సరాల మానవ జీవన సారమే హిందూ ధర్మం. దానిని అర్థం చేసుకోవటం ఈ తరానికే కాదు అన్ని తరాలవారికీ అవసరం. కేవలం యిది మనకు మాత్రమే కాదు. సమస్త మానవ జాతికీ మౌలికమయిన అవసరం.

ఆ అవసరాన్ని గుర్తించి, దాన్ని తీర్చేందుకు రూపొందించిన రచనల సమాహారమే మీ ముందున్న ఈ పుస్తకం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=839**

* * *